విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 315 | శనివారం 28 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 315 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 SATURDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

## అయన గేమ్ ఛేంజర్



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిం దని ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పుడు దేశంలో అమలవుతున్న అనేక సంస్కరణలను తీసుకొచ్చిన ఘనత మన్మోహన్ కు దక్కుతుందని కొనియాడారు.

**తీరని లోటు :** ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళి అర్పించారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారన్నారు. అనేక ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. గ్రామీణ ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని తెలిపారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు.

## భూముల ధరలపై ప్రభుత్వం తాజా నిర్ణయం

### బారులు తీరిన జనం..




అమరావతి: ఏపీలో భూముల ధరల మార్కెట్ విలువ పెంపు పైన ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. జనవరి 1 నుంచి పెంపు దిశగా ప్రభుత్వం తొలుత కసరత్తు చేసింది. అయితే, స్థానికంగా వస్తున్న ఫీడ్ బ్యాక్ తో పునరాలోచనలో ఉంది. ఈ నెల 30న ప్రభుత్వం ఈ అంశం పైన కీలక సమావేశం ఏర్పా టు చేసింది. ఇటు భూముల మార్కెట్ విలువ పెరుగుతుందనే అంచనాలతో రిజిస్ట్రార్ కార్యాల యాల ముందు ప్రజలు బారులు తీరుతున్నారు. పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి.

**ధరల పెంపు పై :** రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న నిర్ణయంపై సర్కారు ఏం చేయబోతోంది అనేది కీలకంగా మారుతోంది. జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరలు పెరుగుతాయనే సమాచారం తో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ప్రజలు బారులు తీరారు. గతం కంటే రెట్టిం పు సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే, ఇటు ప్రభుత్వం మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. జనవరి 1 నుంచి పెంచాలనే నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడినట్లు సమాచారం. ఈ నెల 30 న జరిగే ఉన్నత స్థాయి సమీక్షలో ఈ అంశం పైన తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.ల

**జనం బారులు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో మార్కెట్ ధరలు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే అధికారులు నివేదిక సమర్పించారు. ఏటా 14వేల కోట్ల రెవెన్యూ చూపించేలా ప్రతిపాదనలు చేశారు. ఇది అమలైతే ఒక్క రిజిస్ట్రేషన్ల ద్వారానే ఏటా 14వేల కోట్ల ఆదాయం వస్తుందని ఆర్థిక శాఖ ఆశలు పెంచుకుంది. ఈ ప్రతిపాదనకు అనుమతి ఇవ్వాలని ఆర్థిక శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2025 జనవరి 1 నుంచే భూముల మార్కెట్ ధరలు పెంచాలని తొలుత నిర్ణయించింది.

30న

**తుది నిర్ణయం :** కానీ, ఈ నిర్ణయం పైన ప్రజల్లో ఆందోళన నెలకొన్నట్లుగా ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఇక, ప్రభుత్వం ధరలు పెంచటం ఖాయమనే భావనతో ఈ నెలాఖరులో గా క్రయ విక్రయాలు పూర్తి చేసేందుకు ప్రజలు రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరుకుంటున్నారు. ఒకటో తేదీ లోగానే తమ లావా దేవీలు పూర్తి చేయాలని భావిస్తున్నారు. అయితే, ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుందామని, జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదావేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు.

## ప్రజలకు ఏం చేయాలని మన్మోహన్ ఎప్పుడూ ఆలోచిస్తుండేవారు: అన్నా హజారే



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే సంతాపాన్ని ప్రకటించారు. దేశ అభ్యున్నతికి, సమాజ సంక్షేమానికి మన్మోహన్ ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. పుట్టినవారంతా మరణిస్తారని... కానీ, వారు చేసిన గొప్ప పనులు, వారసత్వం మాత్రం మిగిలిపోతాయని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను మన్మోహన్ చూపించారని కొనియాడారు.2010లో తాము అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టినప్పుడు తనను మన్మోహన్ చర్చలకు ఆహ్వానించారని అన్నా హజారే గుర్తు చేసుకున్నారు. అవినీతిని వ్యతిరేకించిన మన్మోహన్... లోక్ పాల్, లోకాయుక్త చట్టాలకు సంబంధించి వెంటనే నిర్ణయాలు తీసుకున్నారని కితాబిచ్చారు. అనునిత్యం దేశానికి, దేశ ప్రజలకు ఏం చేయాలనే దానిపై ఆలోచించేవారని చెప్పారు. మన్మోహన్ భౌతికంగా దూరమైనా... మన మనసుల్లో చిరకాలం నిలిచి ఉంటారని అన్నారు.

## సంక్రాంతి తర్వాత ఏపీలో మళ్ళీ మూడురోజుల పండుగ.. రెడీ అవ్వమన్న చంద్రబాబు!



అమరావతి: సంక్రాంతి పండుగ తర్వాత ఏపీలో మూడు రోజుల పండుగ రాబోతుంది. ఈ పండుగకు అందాల అరకు రారమ్మని పిలుస్తోంది. ఈ శీతాకాలంలో అందాల అరకును చూడటానికి పర్యాటకులు భారీగా అరకు వెళు ంటారు. అటువంటి అరకు అందాలను వీక్షించే వారికి అరకులో మూడు రోజుల పాటు జరగనున్న అరకు ఉత్సవాలు ఆకట్టుకోనున్నాయి.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అరకు ఉత్సవాలు అక్కడి సంస్కృతిని తెలియజేసేలా ఘనంగా జరిగాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వం అరకు ఉత్సవాలను నిర్వహించలేదు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావటంతో అరకు ఉత్సవాలకు కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ అరకు ఉత్సవ్ బీలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు నిర్వహిస్తారు. సాంప్రదాయ గిరిజన నృత్యాలతో పర్యాటకులను ఆకట్టుకుంటారు.శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన సవర, కొమ్ము బూర, కోయ నృత్య ప్రదర్శనలతో పాటు స్ట్రీట్ డ్యాన్స్ లు ఆకట్టుకుంటాయి. ఈ మేరకు తాజాగా జనవరి 31వ తేదీ నుండి మూడు రోజుల పాటు అరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు.అరకు ఉత్సవాలే కాదు, మారేడుమిల్లి ఉత్సవాలు ఫిబ్రవరి 23, 24, 25 తేదీలల్లో మారేడుమిల్లి లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అరకు ఉత్సవ్‌లో భాగంగా హాట్ ఎయిర్ బెలూన్, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి పోటీలు, ఆటలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు.అదేవిధంగా అరకు, బొర్రాగుహలును ప్లాస్టిక్ ఫ్రీ డెస్టినేషన్ గా ప్రకటించడం జరిగిందని, అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాలలో చిన్న సైజు నుండి రెండు లీటర్ల వరకు గల ప్లాస్టిక్ వాటర్ బోటిల్స్ ను కూడా నిషేదించడం జరిగిందని స్పష్టం చేసారు. ఆయా ప్రాంతాలను సందర్శించే పర్యాటకులు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆయా ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగం, కొనడం, అమ్మడం లాంటి వ్యవహారాలు నిషేధమని స్పష్టం చేసారు. ఈ నిబంధనలు జనవరి ఒకటి నుండి అమలులోకి వస్తాయన్నారు. అరకు, మారేడుమిల్లి ఉత్సవాల నిర్వహణకు మూడేసి కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగిందని వివరించారు.

## ఇక సమరమే..



అమరావతి: కూటమి ప్రభుత్వం పై వైసీపీ పోరుబాట మొదలు పెట్టింది. ఇప్పటికే రైతులకు మద్దతుగా ర్యాలీ లు నిర్వహించిన వైసీపీ .. ఈ రోజు రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అన్ని జిల్లాల్లో నూ ధర్నాలు నిర్వహించింది. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి.. ప్రజల పైన భారం వేసిందని వైసీపీ ఆరోపిస్తోంది. అదే సమయంలో కేసులకు తాము భయపడేది లేదని పార్టీ నేతలు తేల్చి చెబుతున్నారు. ఇక ప్రభుత్వం పై సమరం కొనసాగుతుందని ప్రకటించారు.

**వైసీపీ పోరుబాట :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల పైన విద్యుత్ ఛార్జీల పేరుతో పెను భారం మోపిందని వైసీపీ పోరుబాట నిర్వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈ నిరసన వేళ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసులకు భయపడి తాము రాజకీయాలు చేయటం లేదన్నారు. వైసీపీకి 11 సీట్లే అనుకోవద్దు, సంబర పడవద్దు... 40 శాతం ఓట్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యుత్ చార్జీలతోపాటు, నువ్వు చేసే ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేసారు.

**వైసీపీ నిరసనలు :** చంద్రబాబు ఒక ప్రాంతానికే పరిమితం అవుతూ అక్కడే వేల కోట్ల అప్పుతో కార్యక్రమాలు చేపడు తున్నారని ఎంపీ మిథున్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీ లు పెరగవని హామీ ఇచ్చారని.. ఇప్పుడు రూ.15,485.36 కోట్ల భారం వేసారని ఆగ్రహ వ్యక్తం చేసారు. ఇప్పటికే రూ.6,072.86 కోట్ల వసూలు ప్రారంభం అయిందని చెప్పుకొచ్చారు. జనవరి నుంచి మరో రూ.9,412.50 కోట్ల బాదుడుకు రంగం సిద్దమైందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తల నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

**రద్దు చేయాలని డిమాండ్ :** విద్యుత్ శాఖకు సంబంధించి డిస్కంల సీఎండీ, ఎస్ఈ, డీఈఈ, ఏఈ కార్యాలయాల ముందు వైసీపీ నేతలు ఆందోళనలు నిర్వహించారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ పత్రాలు సమర్పించారు. అదే విధంగా .. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు చేయటం లేదని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. వైసీపీ నిరసనల పై మంత్రులు ఫైర్ అవుతున్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని ఆరోపిస్తున్నారు. ధర్నాలు చేసే హక్కు లేదని వాదిస్తున్నారు.

## చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారు?: రోజా



అమరావతి: విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ నిరసన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ... ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుకుంటూ పోతుంటే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అడిగారు. పెంచిన ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారని రోజా విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే ఒప్పుకోబోమన్న పవన్... ఈరోజు ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు నిలదీయలేకపోతున్నారని అన్నారు.

## ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్‌ను నిలదీస్తున్నారు: మంత్రి సంధ్యారాణి




అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల బాదుడుతో ప్రజలపై భారం మోపుతోందని వైసీపీ ధర్నాలు, ఆందోళనలు చేపడుతుండడం పట్ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందించారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్ ను నిలదీస్తున్నారని వెల్లడించారు. ఆనాడు పరదాల మాటున నక్కి, ఇప్పుడొచ్చి ధర్నాలు చేస్తున్నారా? అని విమర్శించారు.

**కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి జగన్ ఓర్వలేకపోతున్నారు: ప్రత్తిపాటి**

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. అధికారం దక్కలేదన్న అక్కసుతో జగన్ కొత్త నాటకాలకు తెరలేపాడని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విద్యుత్ రంగానికి జగన్ రూ.1.29 లక్షల కోట్ల మేర నష్టం కలుగజేశాడని ప్రత్తిపాటి ఆరోపించారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడానికి ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపింది జగనే అని, జగన్ తన పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని వివరించారు. విద్యుత్ చార్జీల పెంపు కూడా జగన్ అవినీతిలో భాగమేనని అన్నారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# హెల్మెట్ దరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం:సీఐ కె. రమేష్



రామసముద్రం డిసెంబర్ 27 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ నందు సీఐ కె రమేష్,ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వాహన దారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి బైక్ నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించని వారు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారని. హెల్మెట్ ధరించండి ప్రాణాలను రక్షించుకోండి. మద్యం తాగి వాహనాలను నడపకండి. మీరు చేసే చిన్న తప్పి దాలు వల్ల ఎన్నో అనర్తాలు కలుగుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి, లోకేష్, శాంతకుమారి, కిరణ్ యాదవ్, బాలాజీ, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా గర్జన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయండి




రామసముద్రం డిసెంబర్ 27 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ ఈనెల 30న మాలల మహా గర్జన ఆత్మీయ సమ్మేళనం చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణ పరిధిలోని బి ఎం ఎస్ క్లబ్ ఆవరణంలో ఈనెల 30వ తేదీన సోమవారం మాలల మహా గర్జన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు రామసముద్రం మాల మహానాడు మండల అధ్యక్షుడు క్రిష్ణప్ప తెలిపారు. మాల మహానాడు నాయకులతో కలిసి గర్జనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతి ఒక్క మాలల కుటుంబ సభ్యులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బాలాజీ, కొమ్ము నారాయణస్వామి,రాజప్ప, గంగప్ప, నరసింహులు, రమణప్ప, నాగరాజా, చంద్రహాసన్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# 'విద్యుత్ ' బాదుడుపై వైసీపీ ఆందోళన




కాకినాడ,రాయల్ జర్నలిజం.) : కూటమి ప్రభుత్వం హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే పెంచిన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శుక్రవారం నగరంలో ఉన్న వైసీపీ కార్యాలయం



నుంచి రామారావు పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందన్నారు విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలపై బారాలు వేయడమేనన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ పార్టీ అధ్యక్షుడు జగన్ సీఎంగా ఉన్న సమయంలో 9గంటలు నిర్వీరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. చంద్రబాబు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చేజిక్కించుకుని కేవలం తాను, తన మనుష్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తే చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటీగా ఉన్నారని ప్రజలకే బాబు పాలనపై క్లారిటీ లేదని కన్నబాబు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, మాజీ కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇ ప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేశారు.

# జగన్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులకు గ్రహణం



పెదపూడి(రాయల్ జర్నలిజం.: జగన్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాస్పత్రలకు గ్రహణం పడితే ఆ గ్రహణాన్ని ప్రస్తుత ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వంలో వీడిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడలోని రూరల్ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్బంగా నల్లమిల్లి మాట్లాడుతూ 2019-24 మధ్య వైకాపా హయాంలో ఒక పెద్ద ప్రైవేటు డాక్టరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా కావడం వలననే ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ దుస్థితి తలెత్తిందన్నారు. గొల్లల మామిడాడలోని 1966లో గ్రామీణ ఆరోగ్య కేంద్రం రంగరాయ మెడికల్ కళాశాలకు అనుబంధ సంస్థగా ఈ ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పారు. కాంగ్రెస్ హయాంలో ఈ ఆర్ హెచ్ సి భవనాలు శిథిలావస్థకు చేరిన పరిస్థితులలో నాడు మెడికల్ కౌన్సిల్ ఆప్ ఇండియా రంగరాయ మెడికల్ కాలేజ్ కి 7 పిజి సీట్లను రద్దుచేయడం జరిగిందన్నారు. ఈ సమస్యను 2009-14 కాలంలో ఆనాటి ఎమ్మెల్యేకు రంగరాయ మెడికల్ ప్రిన్సిపాల్, మెడికల్ సిబ్బంది విన్నవించినప్పటికీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి స్పందన రాలేదన్నారు. 2014 లో తాను ఎమ్మెల్యే అయ్యాక ఈ హాస్పిటల్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించడంతో రూ.5 కోట్ల నిధులు అవసరమైన నేపధ్యంలో విభజిత రాష్ట్రంలో ఒకేసారి అంత మొత్తం ఇవ్వలేని పరిస్థితులలో దశలవారీగా అభివృద్ధి చేయడానికి ఆయన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనుకోని పరిస్థితులలో నాబార్డు నుండి ఆరోగ్య సంస్థలను అభివృద్ధి చేయాలని సహకారం అందడంతో రూ. 5 కోట్ల నిధులు మంజూరు కావడం, ఆ నిర్మాణాలు పూర్తిచేయడం జరిగిందన్నారు. నిర్మాణం పూర్తయ్యే లోపే వైద్య ఆరోగ్యశాఖ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మరియు ఇతర అధికారులతో సమావేశమై గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయం అందాలంటే ఈ హాస్పిటల్ ని మెరుగుపరచాలని నిర్ణయించి మెడికల్ కాలేజ్ నుండి పలు రకాల స్పెషలిస్ట్ వైద్యులు వారానికి రెండు మూడు రోజులు ఇక్కడ అందుబాటులో ఉండి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వైకాపా హయాంలో రూరల్ హెల్త్ సెంటర్ ను నిర్వీర్యం చేసారని ఎమ్మెల్యే నల్లమిల్లి మండిపడ్డారు. ప్రస్తుతం ఎటువంటి అసౌకర్యం లేకుండా వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, టీడీపీ నాయకులు తమలంపూడి శివ రామకృష్ణారెడ్డి, జుత్తుక సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును నమ్మి ఓటు వేసినందుకు ప్రజలకు కరెంట్ షాక్




కాకినాడరూరల్ రాయల్ జర్నలిజం.కరెంటును పట్టుకుంటే షాక్ కొట్టినట్టు ప్రజలకు చంద్రబాబు నాయుడు కి ఓటు వేస్తే షాక్ కొట్టిందని మాజీ మంత్రి,కాకినాడ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు పేర్కొన్నారు.కాకినాడ రూరల్ వైద్య నగర్ కాకినాడ జిల్లా వైఎస్ఆర్సీపీ క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న కరెంట్ చార్జీల బాదుడుపై జిల్లాలో వైయస్ ఆర్ సీపీ చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి ప్రజలు హాజరయ్యి విజయవంతం చేశారన్నారు.ప్రజా పోరుబాటలో భాగంగా ఈ రోజు విద్యుత్ కేంద్రాలకు కరెంట్ చార్జీలను తగ్గించాలని పార్టీ శ్రేణులతో ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా ఎక్కడ సభ పెట్టిన కరెంట్ బిల్లులు తగ్గించాలని అన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు అధికారం లోకి వచ్చాక కరెంట్ బిల్లును పెంచి ప్రజల వెన్నిముక్కని విరగ కొడుతున్నారని ఎద్దవ చేశారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాల అమలులో ప్రజలకు రోజు షాక్ ఇస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జనవరి 3న ఫీజు రియంబర్స్మెంట్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమించబోతుందని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇసుక,మట్టి,బ్రాందీ షాపులు అనే తేడా లేకుండా అన్నింటా దోపిడి

## మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..




సీతానగరంరాయల్ జర్నలిజం.రాజానగరంలో కూటమి ప్రభుత్వపాలన తీరుపై విమర్శల వర్షం కురిపించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా.జగనన్న ప్రభుత్వంలో రాజానగరం నియోజక వర్గంలో మంజూరు చేయించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం వచ్చాక అటకెక్కించారని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజానగరంలో కూటమి ప్రభుత్వ పాలన తీరును విమర్శించారు.కాంట్రాక్ట ర్లను పిలిచి పర్సెంటేజ్ డిమాండ్ చేస్తున్నారని,ఫలితంగా 90శాతం పూర్తయిన సీతానగరం రోడ్డు పని కూడా ఆగిపోయిందని ఆయన ఆరోపించారు.ఇసుక,మట్టి,బ్రాందీ షాపులు,అలాగే వి ఆర్ ఓ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు అన్ని రకాల ఉద్యోగస్తుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలనా సాగుతోందని ఆయన విమర్శించారు.ఎవరు ఏ చిన్న పనికోసం వెళ్లిన రూ 500దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నా రని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో 60కోట్లు ఖర్చయింది 70కోట్లు ఖర్చయింది ఆ సొమ్ము సంపాదించుకోవద్దా అని మాట్లాడుతున్నట్లు తెలుస్తోందని రాజా అన్నారు. ఎన్నికల ముందు వాళ్లకు ఐదు వేలు,వీళ్లకు ఐదు వేలు అంటూ పేదలకు సాయం చేసినట్లు 50 లక్షలు ఖర్చుచేసి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయించుకున్నారని,తీరా అధికారంలోకి వచ్చాక 5వేలు కాదుకదా,ఐదు పైసలు కూడా ఎవ్వరికీ ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. దోపిడీయే ఎజెండాగా పాలన జరుగుతున్నా, మరికొంత సమయం ఇచ్చి చూడాలని వేచి ఉన్నామని రాజా అన్నారు.ఇప్పటికే 7నెలలు వేచి చూశామని, మరో ఐదారు నెలలు ఇలాగే వేచి ఉంటామని అన్నారు.అందుకే పూర్తి స్థాయిలో రోడ్లు ఎక్కడం లేదన్నారు. 91 కోట్ల రూపాయలతో తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీమ్,38కోట్ల రూపాయల మైనర్ ఇరిగేషన్ స్కీమ్,రూ 215కోట్లతో ప్రతి ఇంటికి గోదావరి నీళ్లు తాగునీరు గా అందించే స్కీమ్ ఇలా ఎన్నో స్కీమ్ లను మంజూరు చేయించామని అయితే ఇవన్నీ అటకెక్కించారన్నారు.సీతానగరం మండలం రఘుదేవపురం లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించామని,వాటిని కూడా పట్టించుకోవడం లేదని,ఎన్ఆర్ జిఎస్ వర్కులను కూడా స్థానికులనే చేసుకోమ ని గతంలో చెప్పామని, దీనివలన లోకల్ గా ఉండేవాళ్లకు బాధ్యత ఉంటుందని భావించి చేస్తే,ఇప్పుడు నువ్వెంత ఇస్తావ్,అనే విధంగా వ్యవహారం తయారుచేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగించాలని జక్కంపూడి రాజా కూటమి ప్రభుత్వానికి సూచించారు.

# ఘనంగా కోస్టల్ బ్యాంకు 25వ వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త వానపల్లి బాబురావు




ఆకివీడు.రాయల్ జర్నలిజం. : కోస్టల్ బ్యాంకు స్థాపించి 25 ఏళ్ళు అయిన సందర్భంగా, సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆకివీడు బ్యాంక్ ఆవరణ లో శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథులు వానపల్లి బాబురావు మాట్లాడుతూ పూర్వం ఆకివీడులో రెండు బ్యాంకులు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం అన్ని బ్యాంకులు ఆకివీడు పట్టణంలో ఉన్నాయని, ఆ కారణంగా బ్యాంకింగ్ రంగం ఎంతో పోటీ తత్వంతో ఉందని, అటువంటి పోటీ తత్వంలో కూడా ఆకివీడు కోసం బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారు అన్నారు. ఆకివీడు బ్యాంకు ద్వారా చిన్న, చిన్న ఖాతాదారు లకు కూడా ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని, ఇటువంటి పోటీ తత్వంలో బ్యాంకు ఖాతాదారులకు మంచి సేవలు అందించడం అభినందనీయమన్నారు. మరో ముఖ్య అతిథి నేరెళ్ల పెదబాబు మాట్లాడుతూ ఆకివీడు కోస్టల్ బ్యాంకు ద్వారా లోన్లు ఇవ్వడం, కట్టించుకోవడమే కాకుండా, ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఆకివీడు ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ ద్వారా,ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ముందు ముందు బ్యాంకు ద్వారా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవలు అందించాలని, ఎంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చివరిగా కోస్టల్ బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకం వలన, ఎంతో అనారోగ్యం పాలవుతున్నారని, దానిలో కొంతైనా తగ్గించాలనే ఉద్దేశంతో, పర్యావరణాన్ని కాపాడే విధంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా తమ బ్యాంకు ద్వారా క్లాత్ సంచులు, ఖాదారులకు, ఆటో డ్రైవర్లకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. త్వరలో కోస్టల్ బ్యాంకు సేవలు భారతదేశమంత విస్తరించ ను న్నాయని, ప్రజలు ఖాతాదారులు తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈరోజు తమ బ్యాంకు ద్వారా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 70 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో చొప్పెర్ల సురేష్, సూరంపూడి ఆంజనేయులు, అసిస్టెంట్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్, క్యాషియర్ భాగ్యశ్రీ, రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్?

## వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు...సొంత పార్టీలోనూ స్పందన లేదు
## మా ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు...ఈ మాటకు కట్టుబడి ఉన్నాం
## జగన్ విధ్వంసం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారు
## విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి,డిసెంబర్ 27 (రాయల్ జర్నలిజం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని...కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్‌కు నాసిరకం బొగ్గును సరఫరా చేశారని, నాలుగు లక్షల టన్నులు కృష్ణపట్నం ప్లాంట్ కోసం కొనుగోలు చేస్తే.. దానిలో లక్ష టన్నులు నాసిరకం కొనుగోలు చేశారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని విమర్శించారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

# ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన దళిత సేన నాయకులు

ఏలూరు, రాయల్ జర్నలిజం : ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ని దళిత సేన నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఉదయంజిల్లా కలెక్టరేట్ లో ఇటీవల భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం యొక్క తీర్పును అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు, ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్, లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ కలిశారు.ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీల్లోని 59 ఉపకులాల వారికి ఉద్యోగ విద్య అన్ని అంశాలలో సమాన న్యాయం జరిగే విధంగా చూడాలని అందుకు శాస్త్రీయబద్ధంగా ఎస్సీల్లోని 59 ఉప కులాల వారికి సమ న్యాయం జరిగే విధంగా వర్గీకరణ చేపట్టాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేసి వినతి పత్రాన్ని కమిషన్ చైర్మన్ కి సమర్పించారు.

# వాడ్రేవు రహదారి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



చీరాల,డిసెంబర్ 27రాయల్ జర్నలిజం ఓడరేవు- పిడుగురాళ్ల రాష్ట్ర రహదారి పనులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పరిశీలించారు.శుక్రవారం పర్చూరు మండలం ఉప్పు టూరు గ్రామం వద్ద రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూములను పరిశీలించారు.అనంతరం రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, పర్చూరు తహసీల్దార్ బ్రహ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కృషిబాబు అకాల మరణం టీడిపి పార్టీ కి తీరని లోటు

## బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల,డిసెంబర్ 27 రాయల్ జర్నలిజంబాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ టీడిపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది స్నేహశీలి, మానవతావాది, సామాజిక సేవా తత్పరుడు, క్రమశిక్షణ, సమర్థత, అకుంఠిత కర్తవ్య దీక్షాపరాయణుడు, కామేపల్లి కృషి బాబు మరణం తెలుగుదేశం పార్టీ కి వ్యక్తిగతం గా తనకి తీరని లోటు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలియచేశారు.
తెలుగుదేశం పార్టీ ఎ కార్యక్రమం నకు పిలుపునిచ్చిన బాధ్యత గా తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోసించే వారు అని అన్నారు. నరసాయపాలెం గ్రామ అభివృద్ధి కి ఎంతో పాటు పడిన కృషి బాబు ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ

### పారదర్శకంగా, నిష్పక్షపాతంగా..

# పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్

## కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 30 నుండి ఫిబ్రవరి 1 వరకు దేహదారుఢ్య పరీక్షలు.

**అనకాపల్లి:**ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం ( అనకాపల్లి ,విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు ) జిల్లా కు సంబంధించి పోలీసుకానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం లో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు డిసెంబర్ 30 వ తేది నుండి ఫిబ్రవరి 1 వరకు దేహదారుఢ్య పరీక్షలు జరగనున్నాయని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు సుమారు 11568 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో పురుష అభ్యర్థులు 9414 మంది, మహిళా అభ్యర్థులు 2154 మంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు ఈ పరీక్షలు సక్రమంగా , ప్రణాళికా బద్ధంగా జరిగేలా.. చర్యలు తీసుకొంటున్నామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

**అభ్యర్థులకు సూచనలు:**
అభ్యర్థులు ఆయా తేదీల్లో నిర్దేశిత సమయంలోనే చేరుకోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాపీలు వెంట తీసుకు రావాలన్నారు.
అభ్యర్థులు తమతో పాటు తేవలసిన సర్టిఫికెట్స్:
1) సెకండరీ స్కూల్ / మెట్రిక్ సర్టిఫ్ కేట్ లేదా తత్సమాన సర్టిఫికేట్,
(2) ఇంటర్మీడియట్ లేదా దాని తత్సమాన సర్టిఫికేట్,
ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించని ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు ఎస్ ఎస్ సి లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ చదివినవారు 1వ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరయ్యారు. మరియు 2వ సంవత్సరం తప్పనిసరిగా సమర్పించాలి 1వ మరియు 2వ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల మార్కుల మెమోరాండం,
3) స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్ (4 వ తరగతి నుండి 10 వ తరగతి , ఇంటర్మీడియట్)
(4 ) కుల సర్టిఫికేట్
(ఎ) OC అభ్యర్థులకు మాత్రమే EWS సర్టిఫికేట్ (రిజర్వేషన్), (బి ) BCలకు నాన్-క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రిజర్వేషన్) (సి) MSP, NCC, CPP, CDI సర్టిఫ్ కేట్‌లు (ప్రత్యేక ప్రాతినిధ్యం), (డి) ఆదిమ ST కోసం షెడ్యూల్డ్ ఏరియా సర్టిఫ్ కేట్ (ABOST) (శారీరక సామర్థ్య పరీక్షలో వెసులబాటు), (ఇ) మాజీ సైనికులకు చెందిన అభ్యర్థులకు మాజీ సైనికుల సర్టిఫికేట్ వర్గం (శారీరక సామర్థ్య పరీక్షలో వెసులబాటు)
(5 ) నివాసం స్థానిక స్థితిని నిర్ణయించడానికి సంబంధిత మండల్ తహసిల్దార్ జారీ చేసిన సర్టిఫ్ కేట్ (ప్రైవేట్ స్టడీ కోసం)
(6 ) %జ్రూూ% సర్టిఫ్ కేట్ (పోలీస్ ఉద్యోగస్తుల పిల్లలు)
(7 ) ఉద్యోగుల కోసం సర్వీస్ సర్టిఫికేట్ (HGs/ పోలీస్ ఉద్యోగులు),
(8) స్థానిక అభ్యర్థిత్వానికి మైగ్రేషన్ సర్టిఫికేట్,

# రక్తహీనత రహిత మన్యం జిల్లా మన లక్ష్యం

## రక్తహీనతతో ఎవరూ బాధపడరాదు

## వైద్యులను, సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం,:** వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, మండల ప్రజా పరిషత్, గ్రామ సచివాలయం తదితర శాఖాధికారుల సమన్వయంతో రక్తహీనత రహిత జిల్లాగా పార్వతీపురం మన్యాన్ని తీర్చిదిద్దాలన్నారు కలెక్టర్. ఇదే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. రక్తహీనత నివారణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మక్కువ మండలం పనస భద్ర గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రక్తహీనతతో ఉన్న గర్భిణీలు, మహిళల రిపోర్టులను కలెక్టర్ పరిశీలించి వారితో మాట్లాడారు. జిల్లాలో రక్తహీనత చాలా ఎక్కువగా ఉందని, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వలన ఈ సమస్య ఉంటుందని అన్నారు. సహజంగా గర్భిణీ లలో రక్త శాతం తక్కువగా ఉన్నప్పటికీ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా నివారించ వచ్చని అన్నారు. ఈ కమిటీ ద్వారా గ్రామం లోని రక్తహీనత గల గర్భిణీలను, మహిళలను గుర్తించి వారికి అవసరమైన ఇంజక్షన్లు, మందులను ఇవ్వడం ద్వారా సమస్యను అధిగమించొచ్చన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సాలూరులో గర్భిణీల కొరకు ప్రత్యేక వసతి గృహం ఉందని, అక్కడ కాన్పుకి నెల రోజుల ముందు నుంచి సమతుల్య ఆహారం అందించడంతో పాటు వైద్యులు, నర్సులు నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ గ్రామంలో గర్భిణీ స్త్రీలు సాలూరు లోని వసతి గృహంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఎన్ఎంలను కలెక్టర్ ఆదేశించారు. ఈలోగా నెలలో రెండు సార్లు వైద్యులు పరీక్షలు జరపాలని, అంగన్వాడీల ద్వారా అందిస్తున్న ఆహారం సరి పోయినదీ లేనిది పరిశీలించాలని అన్నారు. ప్రతి గర్భిణీ సుఖః ప్రసవం కావాలని, రక్తహీనతతో ఎవరూ బాధపడరాదని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఆశా వర్కర్, ఏఎన్ఎం, వైద్యులు రక్తహీనత గల వారిని తప్పనిసరిగా ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలని, ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు ఖచ్చితంగా ప్రతిరోజూ తీసుకునేలా చూడాలని పేర్కొన్నారు. తద్వారా రక్తహీనత రహిత జిల్లాగా పార్వతీపురం మన్యం కాగలదని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని వారికి పీఎంఏవై కింద ప్రభుత్వం గృహాలను మంజూరు చేస్తుందన్నారు. రేషన్ కార్డు ఉండి గతంలో మరుగుదొడ్లు మంజురుకాని వారికి కొత్తగా రూ.15వేల నిధులతో మరుగుదొడ్లను మంజూరుచేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధిహామీ కింద గొర్రె పిల్లలు, ఆవుల పెంపకం, ఆయిల్ పామ్, చెక్ డ్యాములు, షెడ్లు వంటివి మంజూరు చేసుకోవచ్చని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. పది మంది రైతులు ముందుకు వస్తే బోరును 50:50 నిధులతో ఐటిడిఏ నుంచి మంజూరుచేస్తామని, తద్వారా రైతులు వారి పొలాలకు సాగునీటిని అందించుకోవచ్చని చెప్పారు. అనంతరం పార్వతీపురం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. అక్కడ విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఆయన కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు బదులివ్వడంతో సంతృప్తిని వ్యక్తం చేసారు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా పదో తరగతి ఉత్తీర్ణత శాతంలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు రానున్న రోజులు కీలకమైనందున విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని కలెక్టర్ హితవు పలికారు. తొలుత కిచెన్ గార్డెన్ ను పరిశీలించిన ఆయన అక్కడ పండించిన ఆకు, కాయగూరలను ఆహారంలో వినియోగిస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. అలాగే ప్రభుత్వం ఆదేశించిన మెనూ మేరకు ఆహారాన్ని అందిస్తున్నట్లు గమనించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం.వినోద్ కుమార్, మక్కువ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, సీడీపీఓ బి.అనంతలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక బృంద మహిళలు, గర్భిణీస్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు విచ్చేసిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్

ఏలూరు,రాయల్ జర్నలిజం: సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఏలూరు చేరుకుంది. తొలుత ఏలూరు కలెక్టరేట్ కు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రాకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి స్వాగతం పలికి పూల మొక్కలను అందజేశారు.ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో అధికారులతో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించి జిల్లా అధికారులతో కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించి ఆయా శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని వెంటనే కమిషన్ కు సమర్పించాలన్నారు. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా సమాచారాన్ని సకాలంలో సమర్పించాలన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులతో ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వారికి ఆయన సూచించారు. జిల్లాలో ఆయా శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు అమలు చేసిన , చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఉపకులాల వారీగా సమాచారాన్ని అందించాల న్నారు.మెయిల్ omcscsubcla ssifi-cation@ gmail.com ద్వారా 2025 ద్వారా కూడా సమర్పించవచ్చు అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె . వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పి కె.పి .శివ కిషోర్, జిల్లా అధికారులు జిల్లా రెవిన్యూ అధికారివి.విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జాయింట్



డైరెక్టర్ వి. జయప్రకాష్ జడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్.విజయరాజు, డీఈవో వెంకట లక్ష్మమ్మ, డ్వామా పిడి సుబ్బారావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎస్.రామ్మో మోహన్ రావు, డిఎస్ పి డి.శ్రావణ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శలు



మండపేటరాయల్ జర్నలిజంమండపేట మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల ఏడిద గ్రామంలో మృతి నొందిన హరిదాసుల సూర్యచంద్రరావు, తాతపూడి మరియమ్మ, మేకా బుల్లబ్బు, కాతేటి సత్యనారాయణ, మెర్నిపాడు గ్రామంలో బొజ్జా సత్యనారాయణ, పాలతోడు గంగరాజు వెంకట్రావు, ఇప్పనపాడు గ్రామంలో మద్దిపాటి మాణిక్యం, అర్తమూరు గ్రామంలో కోనాల పెద్దబ్బాయి, ఉద్దగిరి మంగతాయారు ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల సుబ్బారెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, వెలగల రామారెడ్డి, చిర్ల చంద్రరెడ్డి, మల్లిడి సత్తిరాజు, చిర్ల వీరబాబు, చిర్ల రామచంద్రారెడ్డి, పర్వతిన వీర్రాజు, గొడితి ఎర్రబ్బు, బలుసు శ్రీను, పదం ఆనంద్, పలివెల దానియేలు, ముగ్గుళ్ళ కాశీకృష్ణ, కుర్మాన శ్యామ్, పెంటపాటి గణపతి, పర్వతిన సుబ్బారావు, బొజ్జా వెంకటేశ్వరరావు, మట్టా వీరవెంకట్రావు, చలికి కృష్ణారావు, విస్సు, పిల్లా తాతాలు, ఎ.సూర్యచంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, చోడె పెదకాపు, రిమ్మలపూడి వాసు, అల్లూరి రామకృష్ణ చౌదరి లు

# ‘యువ ఉత్సవ్ ‘ యువత ప్రతిభకు చక్కని వేదిక

ఏలూరు,,రాయల్ జర్నలిజం: యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని జిల్లా యువజన అధికారి దూలం కిషోర్ అన్నారు. యువతరం సానుకూల దృక్పథంతో ఈ పోటీ ప్రపంచంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ ,నెహ్రూ యువ కేంద్ర , ఏలూరు జిల్లా, యువజన సర్వీసెస్ సెట్ వెల్ మరియు ఆదిత్య డిగ్రీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం ఆదిత్య డిగ్రీ కళాశాల లో శుక్రవారం నిర్వహించారు. ఈ యువ ఉత్సవ్ లో వచ్చిన అవకాశాన్ని యువతి ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏలూరు జిల్లా యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలన్నారు. యువజన సర్వీసులు సెట్ వెల్ సీఈఓ శ్రీ ప్రభాకర్ గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న



లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు, ఈ యువ ఉత్సవ్‌లో ప్రతిభావంతులైన యువతను ఎన్నుకునేందుకు తమ కళాశాలను వేదికగా చేసుకున్నందుకు సంతోషకరమని తెలియపరిచారు. సైన్స్ మేళ, పెయింటింగ్ లో, పద్య రచన, ప్రసంగంకు, ఫోటోగ్రఫీ కు, జానపద/సాంప్రదాయ కళలలో జిల్లా యువత పాల్గొనడాన్ని ప్రశంసించారు. మన జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ప్రధాని దివంగత శ్రీ మన్మోహన్ సింగ్ గారికి నివాళు లర్పించి వారి ఆత్మశాంతికై మౌనం పాటించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అభినయ నృత్య భారతి సెక్రటరీ శ్రీ డి హేమ సుందర్ గారు మరియు కళాశాల సిబ్బంది, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు: వేగుళ్ళ



మండపేటరాయల్ జర్నలిజంమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. ఆయన మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. మన్మోహన్ సింగ్ మరణం భారతదేశాని తీరని లోటు అని అన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# ట్రేడ్ ఫేయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి



ఏలూరు సిటీ రాయల్ జర్నలిజం: నూతన సంవత్సర, సంక్రాంతిని పురస్కరిం చుకొని ఏలూరు నగరంలో ప్రజల వినోదం కోసం విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి)తెలిపారు. స్థానిక శనివార పుపేట పాత తివాచి సెంటర్ నందు ఉన్న ఎగ్జిబి షన్ గ్రౌండ్‌లో ట్రీబ్యూల్ ఆర్ ముఖ ద్వారం తో ఏర్పాటు చేసిన విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) లాంఛ నంగా శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో ట్రీబ్యూల్ఆర్ ముఖ ద్వారం హంగులతో వినోదా న్ని ఆహ్లాదాన్ని అందించే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఉందన్నారు. పిల్లలకు, పెద్దలకు అధునాతన అమ్యూజ్ మెంట్ అందించేందుకు బ్రేక్ డాన్స్, సొలంబో, కొలంబస్, క్రాస్ వీల్, జాయింట్ వీల్, పిల్లల కోసం ప్రత్యేకంగా బేబీ ట్రైన్, స్కార్పియో, మోటార్ సైకిల్, షూటింగ్ తదితర ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. అంతే కాకుండా భారత దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి షాపింగ్ మాల్స్, పిల్లలకు ఎలక్ట్రానిక్ ఆట వస్తువులు, ఆకర్షణీయమైన జ్యువలరీ, కాటన్ రెడీమేడ్, లెదర్ హ్యాండ్ బ్యాగ్స్, గృహోపకరణాలు, కశ్మీరీ తివాచీలు, ఢిల్లీ మసాలా పాపడ్ (అప్పడం) ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్, గోబీ మంచూరియా, తదితర ప్రత్యేకమైన రుచికరమైన తినుబండారాలను విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నందు అన్ని సౌకర్యాలతో ప్రజలకు మంచి వినోదం కలిగించే విధంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎగ్జిబిషన్ నిర్వాహకుల పనితీరుకు అద్దం పడుతుందన్నారు.ఈ ఎగ్జిబిషన్ నూతన సంవత్సర, సంక్రాంతి ని పురస్కరించుకొని ఏలూరు ప్రజలకు ఆహ్లాదంగా ఉంటుం దన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు పప్పల అనిల్ కుమార్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి పథకాలు: చైర్ పర్సన్ రాణి




మండపేటరాయల్ జర్నలిజం గత తమ వైసిపి ప్రభుత్వం హయాంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కి అనేక పథకాలు ప్రవేశపెట్టామని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట డొక్కా సీతమ్మ భవన్ లో మెప్మ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వ పాలనలో మండపేట పట్టణంలో ఆసరా సున్నా వడ్డీ పథకాల ద్వారా దాదాపు 36కోట్ల రూపాయలు పొదుపు సంఘాల మహిళలకు అందించామన్నారు.తమ అధినాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అనంతరం పట్టణ పరిధిలో 98 గ్రూపులకు రు 9.80 లక్షలు రివాల్వింగ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్ పి లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపు పై వైసిపి నిరసన

మండపేటరాయల్ జర్నలిజంసామాన్యులపై విద్యుత్ ఛార్జీలు పెంచి బాదుడు పై బాదుడు వేశారని జిల్లా వైసిపి అధ్యక్షులు, మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆద్వర్యంలో శు క్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తొలుత మండపేట విజయ లక్ష్మి నగర్ లోని వైసిపి కార్యలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. పాద యాత్ర గా రాజారత్న, కరాచీ, కలువపువ్వు సెంటర్, రథం సెంటర్, తహసిల్దార్ కార్యలయం, మారేడు బాక జంక్షన్ మీదుగా మారేడు బాక విద్యుత్ సబ్ స్టేషన్ కు చేరుకున్నారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు విచ్చేశారు. అక్కడ విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ప్రజలపై పెను భారం మోపిందని విమర్శించారు.ఎన్నిక ముందు అశ్వద్ధామ అతః కుంజర అన్నట్లు సంపద సృష్టి చేస్తామని చంద్రబాబు చెప్పారని పేర్కొన్నారు. ఇపుడు కేవలం



వారి నాయకులు, కార్యకర్తలకు సంపద దోచి ఇస్తున్నారని ఎద్దేవా చేసారు. సూపర్ సిక్స్ అటకెక్కిందన్నారు. ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉసు లేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. ఎస్ సి ఎస్ టి లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ హామీ మార్చిపోయారని ఆరోపించారు. ఇక ఇసుక దోపిడీ కి అడ్డు అదుపు లేదని మండిపడ్డారు. ప్రతి మద్యం దుకాణం లో ఎమ్మెల్యే లకు వాటాలు వున్నాయని విమర్శించారు. లెక్క లేనన్ని బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు.గతం లో విద్యుత్ చార్జీలు పెంచకుండా జగన్ చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. డిస్కం భారాన్ని ప్రభుత్వం భరించేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రు 5,380 వేల కోట్లు అదనపు భారం చంద్రబాబు ప్రజలపై విద్యుత్ చార్జీలు వేశారని పేర్కొన్నారు. పెంచిన ఛార్జీలు తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి,వైసిపి నాయకులు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రీ పాపా రాయుడు, దూలం వెంకన్న బాబు, టౌన్ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా,ఎంపిపి వుండమట్ల వాసు, నాయకులు వల్లూరి రామకృష్ణ, పలువెల సుధాకర్, పోలమల సత్తిబాబు, సాధనల శివ భగవాన్, శెట్టి నాగేశ్వరరావు,మందపల్లి రవికుమార్, మలిసెట్టి సత్యనారాయణ, సిరిపురపు శ్రీనివాస్, మూడు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ అస్తమయం.. దేశానికి తీరని లోటు..

## ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి రాయల్ జర్నలిజం గొప్ప ఆర్థిక సంస్కర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలదేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. .డాక్టర్ మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించారన్నారు . 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన భారతదేశంలో ఆర్థిక సరళీకరణకు పునాది వేశారు. ఇది ప్రపంచ స్థాయిలో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి తో పాటు ఎన్డీఏ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# మన్మోహన్ సింగ్‌ను రాజకీయాల్లోకి తెచ్చింది మన పీవీనే



అమరావతి : దేశంలో ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతోపాటు రాజకీయాల్లో తనదైన విశిష్ట ముద్ర వేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది మన తెలుగువాడే కావడం విశేషం. ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు రాజకీయాలు పరిచయం చేసింది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కావడం గమనార్హం.1991లో ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించడానికి మన్మోహన్ సింగ్‌ను రాజ్యసభకు పంపించి ఆర్థిక మంత్రిని చేశారు పీవీ నరసింహారావు. లిబరలైజేషన్, ప్రవేటైజేషన్, గ్లోబలైజేషన్ పాలసీతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు ఈ ఇద్దరు దిగ్గజాలు.ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల ప్రైవేటీకరణ ద్వారా చేసిన నాటి సంస్కరణలు దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడంలో ఎంత కీలకంగా మారాయో తెలిసిన విషయమే. వాటి ఫలాలు ఇప్పటికీ అందుతున్నాయి. ఈ క్రమంలోనే నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలను ఇటీవల ప్రశంసించడం గమనార్హం.కాగా, మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు.మన్మోహన్ సింగ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ.. ఆయన కుటుంబసభ్యులకు ఫోన్ చేసి మాట్లాడారు. మరోవైపు, వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఎయిమ్స్‌కు వెళ్లారు. బెల్గావిలో సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఢిల్లీకి హుటాహుటిన బయల్దేరారు. శుక్రవారం నాటి అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.ఢిల్లీ ఎయిమ్స్‌కు భారీ ఎత్తున కాంగ్రెస్ నేతలు చేరుకుంటున్నారు. ఆస్పత్రి వద్ద పెద్ద మొత్తంలో బలగాలు మోహరించాయి. తొలుత భారత ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్.. ఆ తర్వాత పదేళ్లపాటు ప్రధానిగా సేలందించారు.1932, సెప్టెంబర్ 26, మన్మోహన్ సింగ్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో తొలిసారి మన్మోహన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఐదుసార్లు అసోం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.1991-96 వరకు అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు మన్మోహన్ సింగ్. తొలి సిక్కు ఆర్థికమంత్రిగా ఆయన రికార్డుల్లోకెక్కారు. భారత ఆర్థిక ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ ఘనత వహించారు. ఇక, 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో భారత ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ సేవలందించారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ చట్టం అమల్లోకి వచ్చాయి. 2024లో ఆయన రాజ్యసభ సభ్యుడిగా పదవీ విరమణ చేశారు. దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ప్రధానమంత్రుల్లో ఒకరిగా మన్మోహన్ సింగ్ నిలిచారు.

# మన్మోహన్ రెండో సారి ప్రధానిగా, వైఎస్సార్ కీ రోల్ - చెరగని ముద్ర..

అమరావతి :మాజీ ప్రధాని మన్మోహన్ కు తెలుగు రాష్ట్రాలతో మంచి అనుబంధం ఉంది. మన్మోహన్ రెండో సారి ప్రధాని కావటం వెనుక వైఎస్సార్ కారణమని ఆయనే పలు సందర్భాల్లో తెలుగు రాష్ట్రాలకు చెం దిన నేతలతో చెప్పేవారు. అదే విధంగా తెలంగాణ ఏర్పాటు..యూపీఏ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా భావించిన జాతీయ ఉపాధి హామీ పథకం సైతం ఏపీ నుంచే ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాని హెూదాలో పలు సందర్భాల్లో మన్మోహన్ పర్యటించారు. హైదరాబాద్ లో పలు పథకాలకు ఆమోదంలోనూ మన్మోహన్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది.

వైఎస్ తో అనుబంధం : మన్మోహన్ సింగ్ 2004, 2009 లో వరుసగా రెండు సార్లు ప్రధానిగా ఎన్నికయ్యారు. పదేళ్ల పాటు ప్రధాని పదవిలో కొనసాగారు. 2009 లో ప్రధాని కావటం వెనుక ఏపీకి నాడు సీఎంగా ఉన్న వైఎస్సార్ పాత్ర గురించి పలు సందర్భాల్లో మన్మోహన్ చెప్పిన సందర్భాలు నేతలు గుర్తు చేసుకుంటున్నారు. నాడు కాంగ్రెస్ నుంచి ఉమ్మడి రాష్ట్రంలో 33 మంది ఎంపీలు గెలుపొందారు. వారి గెలుపు వెనుక వైఎస్సార్ కారణమని మన్మోహన్ విశ్వసించారు. అదే విధంగా నాటి రాజకీయ పరిస్థితులను ఒంటరిగా ఎదుర్కొని రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ను వైఎస్ అధికారంలోకి తీసుకొచ్చారు. ఒక, సీఎంగా వైఎస్సార్ నాడు ఏపీకి పలు ప్రాజెక్టులను మన్మోహన్ తో చర్చల ద్వారా సాధించారు.

సీమ రాగి సంగటి రుచి చూసి : కాంగ్రెస్ సారధ్యంలోని యూపీఏ ప్రభుత్వం నాడు ప్రతిష్ఠాత్మకంగా భావించిన ఉపాధి హామీ పథకం సైతం ఏపీ నుంచే ప్రారంభించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో 2006, ఫిబ్రవరి 2న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దేశంలో తొలిసారిగా ప్రారంభించా రు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ-1 చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి సీఎం వైఎస్సార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యంత దుర్భిక్ష ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు, కూలీల వలసల నివారణ కోసం ఈ పథకాన్ని దేశంలో మొదటిసారిగా ప్రారంభిం చారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు కరువుపై పోరాటం చేసేందుకు మద్దతుగా ఉపాధి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అప్పట్లో ప్రకటించారు. సర్పంచ్‌తో కలిసి రాయలసీమ రాగి సంగటిని మన్మోహన్, సోనియా తిన్నారు.



తెలుగు రాష్ట్రాల పై చెరగని ముద్ర : యూపీఏ అధికారం కోల్పో యిన తరువాత కూడా మాజీ ప్రధాని హెూదాలో మన్మోహన్ సింగ్ మరోమారు అనంతపురం జిల్లాకు వచ్చారు. ప్రధాని హెూదా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో.. వైఎస్సార్ మరణం సమయంలో హైదరాబాద్ .. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వేళ హైదరాబాద్ లో బాంబు పేలుళ్లు జరిగిన సమయంలోనూ మన్మోహన్ రాష్ట్రానికి వచ్చారు. రోశయ్య ప్రధానిగా ఉన్న సమయంలో శ్రీకాళహస్తి వద్ద జరిగిన పలు కార్యక్రమాల్లో మన్మోహన్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ కు మెట్రో, ఓఆర్ఆర్, విమానాశ్రయ విస్తరణ పనులకు మన్మోహన్ పూర్తి స్థాయిలో సహకరించారు.

# ఆ బ్రాండ్ల మద్యం దే హవా- ప్రభుత్వ నిర్ణయంతో, ఫుల్లు కిక్కు..!



అమరావతి : ఏపీలో కొత్త ఏడాది వేళ మద్యం అమ్మకాలు భారీగా ఊపందుకున్నాయి. కూటమి ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ విధానంతో అన్ని బ్రాండ్ల మద్యం అందుబాటులోకి వచ్చింది. రికార్డు స్థాయిలో అమ్మకాలు కొనసాగుతున్నాయి. అయితే, ప్రభుత్వం రూ 99 కే మద్యం అందిస్తామని చెప్పటంతో.. ఇప్పుడు ఈ బ్రాండ్ల దే హవా కొనసాగుతోంది. 25 శాతం అమ్మకాలు ఈ బ్రాండ్ల నుంచే ఉన్నాయి. కాగా, ఈ స్థాయిలో అమ్మకాలు ఉన్నా.. ప్రభుత్వ ఆదాయం మాత్రం తగ్గుతోంది.

ఆ బ్రాండ్లే కావాలి : ఏపీలో మద్యం అమ్మకాల్లో రూ 99 మద్యానికి డిమాండ్ పెరుగుతోంది. మద్యం అమ్మకాల్లో సగటున ఈ మద్యం అమ్మకాలు 25 శాతం మేర ఉంటున్నాయి. కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ 99 కే మద్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏపీలో ఈ మద్యానికి వస్తున్న డిమాండ్ తో ఇతర లిక్కర్ కంపెనీలు సైతం ఇదే రకం మద్యం తయారీకి సిద్దం అవుతు న్నాయి. ఈ బ్రాండ్ల మద్యం అమ్మకాలు పెరగటంతో ప్రభుత్వానికి వచ్చే రెవిన్యూ తగ్గుతున్నట్లు ఎక్సైజ్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదే సమయంలో షాపుల లైసెన్సీల ఆదాయమూ తగ్గుతోంది. కానీ, వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు అమ్మకాలు సాగుతున్నాయి.

అనూహ్య డిమాండ్ : రూ 99 మద్యంకు వినియోగదారుల నుంచి భారీగా డిమాండ్ ఉన్నట్లు మద్యం వ్యాపారులు చెబు తున్నారు. ప్రతీ నెలా రూ 99 మద్యం సగటున 30 లక్షల కేసుల వరకు అమ్మకాలు సాగుతున్న ట్లు తెలుస్తోంది. కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి వచ్చిన సమయం నుంచి ప్రతీ నెలా వీటి అమ్మకా లు క్రమేణా పెరుగుతున్నాయి. నెల మొత్తం రాష్ట్రంలో అమ్మే 30 లక్షల కేసుల్లో 99 బ్రాండ్ల మద్యమే దాదాపుగా 8 లక్షలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. గతంలో చీప్ లిక్కర్ ఉన్నా అమ్మకాలు ఈ స్థాయిలో ఎప్పుడూ కనిపించలేదని అధికారులు వెల్లడించారు.

ప్రభుత్వ ఖజానా పై : దీంతో, రానున్న రోజుల్లో ఈ 99 మద్యం అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా లు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడు మరిన్ని మద్యం కంపెనీలు సైతం రూ 99 కే మద్యం అందించే లా కసరత్తు చేస్తున్నాయి. కానీ, ఈ అమ్మకాలతో ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. రూ.200 ధర ఉన్న సీసా అమ్మినప్పుడు ప్రభుత్వానికి రూ.170 ఆదాయం వస్తే.. రూ.99 సీసా అయితే అందు లో సగమే వస్తుంది. వ్యాపారుల నుంచి రూ 99 బ్రాండ్లు కావాలని ఎక్సైజ్ శాఖపై ఒత్తిడి పెరుగుతోంది. కానీ, రూ 99 కే మద్యం అందిస్తామనే హామీ మేరకు ప్రస్తుతం ఆదాయం తగ్గుతు న్నా పెరుగుతున్నఅమ్మకాలతో తగ్గుతున్న ఆదాయం భర్తీ చేసుకునే ఆలోచనలో ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు సిద్దం చేస్తోంది.

# అల్లు అర్జున్ కేసులో మలుపు: రంగంలో దిగిన టీమ్



హైదరాబాద్: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చుట్టూ ముసురుకున్న వివాదాలు రోజురోజుకూ మరింత తీవ్ర రూపాన్ని దాల్చుతూ వస్తోన్నాయి. సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్న నేపథ్యంలో- రోజుకో మలుపు తిరుగుతోంది. అల్లు అర్జున్‌ను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తోంది.సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని స్వయంగా అసెంబ్లీలో సైతం ప్రస్తావించడం.. దీని తీవ్రతకు అద్దం పట్టినట్టయింది. ఇక ముందు రాష్ట్రంలో ఎలాంటి బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమనీ ప్రకటించారాయన.ఈ విషయంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ పెద్దలందరూ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైనప్పటికీ పెద్దగా సానుకూలత వ్యక్తం కాలేదు. అదే సమయంలో అటు ఐకాన్ స్టార్ కష్టాలకూ తెర పడట్లేదు. ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆయన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకూ హాజరయ్యారు.సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో నేడు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరు కానున్నారు. ఆయన అరెస్టయిన సమయంలో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది కోర్టు. నేటితో ఈ రిమాండ్ ముగియబోతోంది. ఫలితంగా అల్లు అర్జున్ కోర్టుకు హాజరు కానున్నారు.నాంపల్లి కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జే శ్రీదేవి ముందు హాజరు కానున్నారు. ప్రముఖ న్యాయవాది జీ అశోక్ రెడ్డి వాదనలను వినిపించనున్నారు. ఈ సందర్భంగా రెగ్యులర్ బెయిల్ కోసం పిటీషన్ చేయనున్నారు. దీనికి న్యాయస్థానం విధించే షరతులకు లోబడి ఉంటామని లిఖితపూరకంగా హామీ ఇచ్చే అవకాశం ఉంది.సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు అల్లు అర్జున్. నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇది. 50,000 రూపాయల పూచీకత్తుపై నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది తెలంగాణ హైకోర్టు.

# హైదరాబాద్ నగర వాసులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్

హైదరాబాద్: చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ ను ప్రారంభించనున్నారు రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్. నూతన రైల్వే టెర్మినల్‌ను 28 డిసెంబర్, 2024న ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కేంద్ర బొగ్గు %డ% గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన నున్నారు. ఇటీవలే చర్లపల్లి రెండవ ప్రవేశ ద్వారం మరియు నూతన రైల్వే టెర్మినల్ అభివృద్ధి పనులు 413 కోట్ల వ్యయంతో పూర్తయ్యాయి. ప్రస్తుతం హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగర ప్రాంతాలకు సంబంధించిన రైళ్లు, మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్ , హైదరాబాద్ మరియు కాచిగూడ స్టేషన్ల ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి జంట నగరానికి పశ్చిమాన లింగంపల్లిని మరొక టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు. ఇదే దృక్పథంతో చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను మరో శాటిలైట్ టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు.హైదరాబాద్‌కి తూర్పు భాగాన ఉన్న చర్లపల్లి స్టేషన్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది మరియు ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండి సౌకర్యవంతంగా ఉంది. అందువలన ఈ చర్లపల్లి స్టేషన్ ను టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయడానికి గుర్తించడమైనది. తద్వారా జంట నగర ప్రాంతంలో ఉన్న ఇతర రైలు టెర్మినల్స్‌పై రద్దీని తగ్గించడమే కాకుండా, ముఖ్యంగా నగరం తూర్పు ప్రాంత ప్రయాణీకులకు ఉపయుక్తంగా ఉంటుంది.ప్రయాణీకుల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక హంగులతో చర్లపల్లి రెండవ ప్రవేశ ద్వారం మరియు నూతన రైల్వే టెర్మినల్ నిర్మించబడింది. స్టేషన్ భవనంలో ఆరు బుకింగ్ కౌంటర్లు, స్త్రీ మరియు పురుషుల కోసం వేరు వేరుగా వేచియుండు గదులు, అలాగే ఉన్నత తరగతి వెయిటింగ్ ఏరియా మరియు గ్రౌండ్ ఫ్లోర్లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఉన్నాయి. అదనంగా మొదటి అంతస్తులో కేఫెటేరియా, రెస్టారెంట్ మరియు విశ్రాంతి గదుల సౌకర్యాలు ఏర్పాటుచేయబడినాయి. నూతనంగా నిర్మించిన ఈ స్టేషన్ లో విశాలమైన కాన్కోర్స్ ప్రాంతాలు మరియు ప్రకాశవంతమైన ప్రవేశ ద్వారం లైటింగ్‌తో ఆధునాతనంగా తీర్చిదిద్దిన ఎలివేషన్ ఉంటుంది.ఒక ప్లాట్‌ఫాం నుండి మరొక ప్లాట్‌ఫాంకు ఇబ్బందిలేకుండా ప్రయాణీకుల రాకపోకలను సులభతరం చేయడానికి ఒకటి 12 మీటర్ల వెడల్పుతో మరొకటి 6 మీటర్ల వెడల్పుకలిగిన రెండు విశాలమైన పాదచారుల వంతెనలు ఏర్పాటు చేయబడినాయి. వీటితోపాటు ప్రయాణీకుల రాకపోకలను సులభతరం చేయడానికి మొత్తం 9 ప్లాట్ఫారమ్లలో 7 లిఫ్టులు మరియు 6 ఎస్కలేటర్లు అందుబాటులోనికి తేవడంజరిగింది. ఈ స్టేషన్లో రైళ్ల నిర్వహణకై కోచ్ డిపోను అధునాతన పద్ధతిలో సువిశాలంగా నిర్మించడం జరిగినది.ఈ స్టేషన్ దాదాపు రూ. 413 కోట్ల వ్యయంతో అనేక మౌలిక సదుపాయాలు మరియు ప్రయాణీకుల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది. ఈ స్టేషన్ అదనంగా 15 జతల రైళ్ల రోజువారీ నిర్వహణ (మెకానికల్, ఎలెక్ట్రికల్ మరియు అండర్ గేర్ చెకింగ్, కోచ్ లను శు భ్రపరచడం మొదలగు పనులు) సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్లో 4 అదనపు హై-లెవల్ ప్లాట్ఫారమ్లు నిర్మించడం జరిగినది మరియు ఇప్పటికే ఉన్న5 ప్లాట్ఫారమ్లను పూర్తి నిడివితో నిర్మించడం జరిగినది. తద్వారా పూర్తి సామర్థ్యం గల అన్నీ రకాల రైళ్ల రాకపోకలకు అనువుగా ఉంటుంది. ఈ స్టేషన్ లో అదనంగా 10 లైన్ లు అందుబాటులోనికి రావడంతో మొత్తం 19 లైన్ల సామర్థ్యంను కలిగి ఉంటుంది.



**స్టేషన్లో రానున్న ప్రధాన సౌకర్యాలు :**

- బస్ బేతో పాటుగా 4-వీలర్ పార్కింగ్, 3-వీలర్ పార్కింగ్ మరియు టూ-వీలర్ పార్కింగ్ కోసం సరిపడా స్థలం.
- కోచ్ లను తెలియజేసే సూచిక బోర్డులు మరియు రైళ్ల రాకపోకలను తెలియజేసే సూచన బోర్డులు,
- పైకప్పు తో కూడిన ప్లాట్ఫారమ్లు
- అన్ని ప్లాట్ఫారమ్లలో పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్,
- రైళ్ల పూర్తి వివరాల విషయ సూచికలు
- 24 గంటల సీసీటీవీ నిఘా.
- స్టేషన్ ప్రాంగణం నుండి అన్ని ప్లాట్ఫారమ్లను నేరుగా కలుపుతూ నూతనంగా నిర్మించిన
- 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# India's hidden crisis: Battling malnutrition for a healthier future

Malnutrition among children in India stands as a pressing public health challenge, intricately linked to poverty, systemic inequalities and environmental hurdlesMalnutrition among children remains a critical public health issue in India, deeply intertwined with poverty, systemic inequalities, and environmental challenges. Despite the nation's economic progress, the persistent issues of undernutrition and micronutrient deficiencies continue to hinder India's overall growth and development, casting a shadow over its aspirations for a healthier future. The 2023 Global Hunger Index paints a grim picture, with India ranked 111th out of 125 countries and a score of 28.7, indicating a "serious" hunger situation.Although there has been marginal improvement from a score of 29.2 in 2015, the pace of progress lags behind peer economies. Disturbingly, India records the world's highest rate of child wasting at 18.7 per cent, while 35.5 per cent of children under five are stunted. These figures highlight the long-term health and developmental implications of malnutrition. Several interconnected challenges exacerbate this issue. Poverty remains a significant factor, with India contributing nearly 40 per cent to the global poverty rate and 389 million people living in poverty across South Asia. Millions of children are left vulnerable to malnutrition due to limited resources.Compounding this is inadequate nutrition and sanitation, as poor dietary intake, restricted access to clean water, and insufficient healthcare facilities worsen the situation.The health and cognitive impacts of malnutrition are profound, weakening immune systems, increasing susceptibility to diseases, and impairing cognitive development. These effects ripple through to academic performance and future opportunities, trapping many in a cycle of poverty. Regional disparities further intensify the problem, with states like Uttar Pradesh, Bihar and Madhya Pradesh shouldering a disproportionate burden of malnourished children. Higher poverty rates and systemic challenges in these regions make addressing the issue even more complex.To combat malnutrition, the Government of India has implemented various programs.

# The key to shaping inclusive future

As automation, artificial intelligence and globalisation reshape industries, lifelong learning and adaptability are essential to staying competitiveIn an era of rapid technological advancements and shifting economic landscapes, the conversation around skill development has never been more relevant. Skills are no longer just tools for employment; they are the chisels and hammers that sculpt our collective future, shaping individuals and nations. Historically, skills were tied to tradition and geography. A farmer learned the trade from generations before, and an artisan honed their craft through years of apprenticeship. But the 21st century has shattered these boundaries. Today, the Advent of automation, artificial intelligence, and globalisation demands a workforce that can continuously adapt, innovate, and learn. Skills are not static; they evolve, and the pace of this evolution is accelerating. At the heart of this transformation lies the understanding that skill development is no longer a one-time event but a lifelong journey. The future belongs to those who embrace this mindset. A software engineer may need to transition to being a data analyst tomorrow. A marketer should delve into behavioural psychology or artificial intelligence. The world is moving toward a gig economy, where flexibility, creativity, and adaptability are not just assets but necessities. Those who rest on their laurels risk being left behind in a world where change is the only constant. India has the brain power needed to rise in the skilled world. Governments, educational institutions, and private enterprises all play a role in fostering a skill development culture.Traditional education systems, built to serve industrial-era needs, must undergo a radical shift. The focus should be more than rote learning or degree acquisition, fostering critical thinking, problem-solving, and technical competencies. Initiatives like coding boot camps, vocational training, and online learning platforms have already begun to disrupt the status quo, democratising access to quality education. But more must be done to ensure inclusivity and widespread reach.When we talk of skills, we mean making one employable to earn a livelihood quickly and decently. As per the National Policy of Skill Development and Entrepreneurship 2015, We had the target to impart various skills to 40 crore



people by the end of 2022. However, around 4 crore people have been trained. Still, there is a massive opportunity for varied stakeholders to come forward and arm our men and women with employable skills. It is nothing but aligning the entire skilling ecosystem with the demands of employers. Today, a considerable gap exists between the demand for a skilled workforce and their availability in the market.Among 150 million young people in developing countries, around 33 per cent are skilled but unemployed, as their employability quotient could be better. Government policy interventions can bridge the gap between demand and supply in the workforce market. Incentivising employable skill development through subsidies, tax benefits, or public-private partnerships can empower citizens to upskill or reskill. Furthermore, governments must create frameworks encouraging lifelong learning, such as subsidised courses or learning credits for professionals looking to update their skills. Meanwhile, industries must recognise their role in creating agile workforces.Corporate training programs, mentorship initiatives, and collaborations with educational institutions are not just investments in employees but investments in the future of the business itself. Companies that foster a culture of continuous learning often enjoy higher productivity, better employee retention, and a competitive edge in their industries. Moreover, the private sector can lead the way in identifying future skills by analysing market trends and technological advancements, ensuring training programmes remain relevant and forward-looking. However, skill development is not just about economic progress but also a tool for social empowerment.In many developing nations, lack of access to education and skills has perpetuated cycles of poverty. Equipping marginalised communities with in-demand skills can uplift entire populations, ensuring more inclusive growth. A young woman in a rural village learning coding or a displaced worker mastering digital marketing are potent examples of how skills can change lives. These stories highlight the transformative potential of skill development, turning adversity into opportunity and fostering hope where it is needed most. This empowerment extends beyond individuals to communities and entire societies. Skilled populations are better equipped to address local challenges, from improving infrastructure to boosting small businesses.In this way, skill development catalyses innovation and self-reliance, reducing dependency on external aid and fostering sustainable growth. Communities investing in their human capital often see a ripple effect, where increased productivity and prosperity lead to better healthcare, education, and quality of life. As we champion skill development, addressing the challenges it presents is also critical. The digital divide, for instance, threatens to exclude those who lack access to technology or internet connectivity.Rural areas and underserved regions often bear the brunt of this inequity, leaving millions without the tools to participate in the modern economy. Bridging this gap requires a concerted effort from the public and private sectors, including infrastructure investments, affordable technology, and localised training programs catering to specific regional needs.Similarly, a one-size-fits-all approach to skills training is likely to fail. Each individual's journey is unique, shaped by their aspirations, context, and potential.Personalised, learner-centric approaches must become the norm. Adaptive learning technologies powered by artificial intelligence can significantly tailor educational content to suit individual needs and learning styles. This ensures that skill development is essential, practical, engaging, and relevant. Moreover, we must shift the narrative around failure in skill acquisition. Learning a new skill often involves trial and error, and creating an environment where individuals feel encouraged to experiment and grow without fear of judgment is essential. Employers and educators must foster a culture that values resilience and continuous improvement over perfection. The metaphor of skill as a sculptor is apt. Like marble, raw talent has limitless potential. But becoming something remarkable requires the right tools, guidance, and effort.Skill development chisels away ignorance carves out opportunities and polishes the rough edges of human potential. It bridges the gap between dreams and reality, between where we are and where we aspire to be. As we look to the future, let us remember the power of skills to redefine what is possible. Whether combating climate change, revolutionising healthcare and wellness, or exploring the frontiers of space, skilled individuals will be at the helm of every breakthrough. By investing in skill development today, we are not just preparing for tomorrow but shaping it.The urgency of this investment cannot be overstated. The COVID-19 pandemic served as a wake-up call, highlighting the vulnerabilities of unskilled or under-skilled workers in a volatile economy. Millions faced job losses, and industries struggled to adapt to new remote work and digital operations norms. Yet, it also demonstrated the resilience of those equipped with the right skills to pivot and thrive in uncertain times. The lessons learned must guide our approach, emphasising the importance of resilience, adaptability, and future-proof skills.Furthermore, as technology evolves, ethical considerations must be integrated into skill development.Understanding the implications of artificial intelligence, data privacy, and sustainability is as crucial as mastering technical competencies. This holistic approach ensures rapid and responsible progress, fostering a future where innovation aligns with human values and societal well-being. In conclusion, skill development is more than a response to economic demands; it is a transformative force that shapes our world. It empowers individuals, drives innovation, and fosters inclusive growth. By investing in skills, we invest in people, and by investing in people, we invest in the future.

# A blow to regional peace

The fragile peace of South Asia faced a severe setback when Pakistan conducted airstrikes in AfghanistanOn the night of December 24, 2024, a series of airstrikes conducted by Pakistan in Afghanistan's Barmal district of Paktika province claimed the lives of at least 15 civilians, including women and children. The strikes targeted seven villages, causing significant destruction, particularly in areas like Murg Bazaar and Laman, where an entire family of five was killed. This incident has further strained relations between Pakistan and Afghanistan, raising serious concerns about the stability of South Asia. The airstrikes appear to be a direct response to Pakistan's growing concerns over the activities of the Tehreek-e-Taliban Pakistan (TTP). Pakistan has justified the strikes as a necessary measure to eliminate TTP hideouts and secure its borders. However, the Afghan Taliban strongly denies these allegations, claiming instead that the airstrikes targeted civilians, including Waziristani refugees who had previously fled military operations in Pakistan's tribal areas. The implications of this attack extend far beyond the immediate violence, casting a shadow over peace and security in South Asia. The airstrikes, coupled with the Taliban's vow to retaliate, risk escalating into a broader conflict between Pakistan and Afghanistan. Such hostilities could destabilise the region, which is already grappling with insurgencies, cross-border terrorism, and long-standing disputes.In addition to the geopolitical ramifications, the humanitarian impact is profound. Afghanistan, a nation still recovering from decades of war, now faces further devastation. Civilian populations, particularly refugees, are bearing the brunt of this violence, with villages like Murg Bazaar reduced to rubble and countless families dis-



placed. The destruction exacerbates an already dire humanitarian crisis, highlighting the urgent need for international aid and support. This conflict also undermines ongoing peace efforts in the region. Dialogues involving Afghanistan, Pakistan, and other stakeholders, essential for fostering stability, risk being derailed by such incidents. Additionally, it hinders cooperative initiatives against terrorism, a shared threat that requires coordinated regional action. The situation further complicates geopolitics in South Asia, prompting countries like India, China and Iran to reassess their strategies. Pakistan's actions, though driven by immediate security concerns, may strain its relationships with traditional allies and global powers advocating for peace in the region. To address this growing crisis, both countries must prioritise dialogue and cooperation.

Constructive bilateral engagement is crucial to resolving mutual concerns, particularly regarding the TTP and border security. Neutral mediators, such as the United Nations, could play a vital role in facilitating these discussions. Beyond bilateral efforts, regional cooperation is essential. A unified initiative led by organisations like the South Asian Association for Regional Cooperation (SAARC) could encourage collective action against terrorism and promote economic interdependence, reducing

# Jordan's ambivalent stance on Palestine


While maintaining a façade of solidarity, Jordan's actions often reveal a pragmatic, if controversial, approach to safeguarding its own interests in a volatile regionJordanian reality towards the Palestinians Jordanians have had a wounded, complicated, and manipulative history. House of Hashim or the Hashemite dynasty rules Jordan with the current King Abdullah II, as the 41st generation of the direct descendants of Prophet Muhammad. While Hashemites were the Sharif and Emir of Mecca with rule over larger Hejaz, they were violently ousted from the control over the same by the rival Saud family. This military loss led to the loss of the symbolically vital title of the "Custodian of the Two Holy Mosques" to the Saud family, of modern-day Saudi Arabia. Hashemites were also to lose monarchial claim of rule on lands of Syria, Lebanon, Palestine and Iraq and were left with only the Jordanian swathes – which unlike other Arab lands was bereft of oil, natural resources, ports, or any other meaningful lever of power. They had to be creative in dealing with the situation and remaining relevant and protected. Geographical contiguity to Palestinian lands led to Jordan demonstrating fluctuating concern that oscillated from supporting the Palestinian cause to willy-nilly, acting against the same. During the Arab-Israeli War of 1948, Jordan occupied the West Bank and East Jerusalem (which it annexed in 1950), only to lose the same to Israel in the Six-Day War of 1967.Historians often note the unique culture of "back channels" (facilitating clandestine meetings) between the Jordanians and Israelis that led to counterintuitive accommodations, even amid war. In the subsequent Arab-



Israel War of 1973 (Yom Kippur War), Jordan had curiously avoided joining Arab ranks against Israel. Jordanian King Hussein had secretly flown to Tel Aviv to warn Israeli Prime Minister Golda Meir of the impending Arab plans to attack Israel. Ultimately when Jordan was morally forced to support the war against Israel, declassified accounts confirm that it was only to preserve Jordan's image in the Arab world and that it had already entered into a tacit agreement with Israel that it would not attack Israeli elements.It wasn't the first time the Jordanians had worked duplicitously against the Arab or Palestinian cause, as just a couple of years earlier, the infamous and bloody "Black September" (Sep 1970 – July 1971) had occurred. Jordanian Army had surrounded camps and townships with Palestinians fidayeen of various groups and brutally cut them down to size. Nearly 3500 were killed in the purge and the PLO (Palestinian Liberation Organisation) fighters were expelled to neighbouring Lebanon. Again, the Jordanians had aligned with Israel before commencing this attack. Importantly Syrian forces that had intervened on behalf of Palestinian fighters were repulsed leaving 600 Syrians dead and a loss of 120 tanks. Interestingly, like the historically insincere support of Jordanians towards the Palestinians, one important figure who participated along the Jordanian forces in massacring the Palestinians was a then Pakistani Brigadier (later dictator) Zia-ul-Haq, who was on deputation!In 1987 Jordanian King Hussein and Israeli foreign affairs minister (later President) Shimon Peres met secretly to work on a peace treaty which was followed up with Jordanians forsaking their claim on the West Bank, the subsequent year.By 1994 the two countries signed a formal Peace Treaty (the second Arab nation after Egypt) and normalised relations with Israel. Odd public bickering on issues like Al Aqsa Mosque aside, the top leadership of both countries kept meeting discretely, whilst Jordan kept maintaining the façade of support towards Palestine. Practically, they engaged and operated as allies. Post the Hamas terror attack (7th Oct 2023) on Israel and the subsequent and disproportionate bludgeoning of the Gaza Strip, the Jordanians had no choice but to expel the Israeli ambassador to maintain face in the Arab world. However, as it was only Iran and its proxies like the Syrian Bashar Al Assad government and the Lebanese Hezbollah who were offering any meaningful resistance to the Israelis – then the Jordanians did the unthinkable in favour of the Israelis when they shot down Iranian drones attacking Israel. Practically, the Jordanians weighed in favour of the Israeli military (all perfunctory concerns towards the beleaguered Palestinians, notwithstanding).Jordanians watched silently as Southern Lebanon was attacked and as the Syrian regime was overrun by forces born out of Al Qaeda, ending the last possible faction that had taken on the Israelis in favour of the Palestinians. For a long, Jordanian King Abdullah had warned against the spectre of a rising "Shia Crescent" (assertion of Shiite rule in Iran, Iraq, Syria and Lebanon).He therefore would be presumably pleased to see the decimation of the sectarian rivals, which coincidentally also ended the last modicum of challenge to the Israelis.Beyond vacuous words, the practical conduct of the Jordanians has been suspiciously two-faced on the ostensible redlines as defined by King Abdullah i.e., "No to abandoning the guardianship of Jerusalem and the holy sites, no to the one-state solution, and no for Jordan to be an alternative homeland for the Palestinians".The picture has perhaps never been further from the so-called Jordanian redlines, as now, the fate of Palestinians, Jerusalem, and the possibility of a two-state solution, is at its lowest. History will judge the conduct of Arab monarchies and their lip-serving commitment towards Palestine, but perhaps none as ambidextrously as the Jordanians, who often fancy themselves to be of the highest order.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM







# రోహిత్ చెత్త బ్యాటింగ్ తో కెప్టెన్సీపైనా ఎఫెక్ట్-మాజీ ఛీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ఫైర్..!




ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటికే స్వదేశంలో కివీస్ తో జరిగిన టెస్టు సిరీస్ ను 0-3 తేడాతో కోల్పోయిన టీమిండియాకు ఆస్ట్రేలియాలోనూ చుక్కలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో ప్రతీ మ్యాచ్ లోనూ రోహిత్ శర్మ పేలవంగా ఆడి పెవిలియన్ చేరుతుండటంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి.ఆస్ట్రేలియాతో జరుగుతున్న మెల్ బోర్న్ టెస్టులో తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా బ్యాటింగ్ తర్వాత ఓపెనర్ గా మైదానంలోకి దిగిన రోహిత్ శర్మ .. కేవలం ఐదు బంతుల్లోనే మూడు పరుగులు చేసి అవుటయ్యా రు. కమ్మిన్స్ బౌలింగ్ లో బోలాండ్ కు క్యాచ్ ఇచ్చి రోహిత్ అవుట్ కావడం అభిమానుల్ని నిరాశపర్చింది. అదే సమయంలో కామెంట్రీ బాక్సులో ఉన్న భారత మాజీ ఛీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్.. తోడి కామెంటేటర్ మార్క్ నికోలస్ అడిగిన ప్రశ్నకు స్పందించారు.రోహిత్ పేలవంగా అవుట్ కావడంపై మార్క్ నికోలస్ అడిగిన ప్రశ్నకు స్పందించిన ఎమ్మెస్కే.. అవును అతని ఫామ్ జట్టు కెప్టెన్సీపైనా ప్రభావం చూపుతోందన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్ తో పాటు గతంలో స్వదేశంలో కివీస్ తో జరిగిన సిరీస్ లోనూ బ్యాక్ టూ బ్యాక్ మ్యాచ్ లు భారత్ కోల్పోవడం దారుణమని ఎమ్మెస్కే తెలిపాడు. భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఎప్పుడూ అలా జరగలేదన్నారు. దానికి కారణం రోహిత్ శర్మ కెప్టెన్సీయే అన్నాడు.కివీస్ తో జరిగిన టెస్టు సిరీస్ లో వరుసగా 2, 52,0,8, 18, 11 పరుగులు స్కోర్ చేసిన రోహిత్ శర్మ.. ఆస్ట్రేలియా సిరీస్ లో తొలి టెస్టు ఆడలేదు. రెండో టెస్టులో బరిలోకి దిగినా వర్షం కారణంగా అది కాస్తా డ్రాగా ముగిసింది. ఇప్పుడు మూడో టెస్టులో మూడు పరుగులే చేసి వెనుదిరిగాడు.

# నీ సేవలు ఇక చాలు: కట్టలు తెంచుకున్న ఆగ్రహం..!!

బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా పాత పాటే పడుతోంది. బౌలర్లను ఎదుర్కొనడంలో తడబడుతోంది. ప్రారంభంలోనే రెండు వికెట్లను కోల్పోయింది. తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, రాదనీ నిరూపించుకుంటోంది.రెండో రోజు ఆస్ట్రేలియా దుమ్ము దులిపింది. 474 పరుగులకు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్ బ్యాటర్ స్టీవెన్ స్మిత్ సెంచరీతో చెలరేగడం.. రెండో రోజు మ్యాచ్‌లో హైలైట్. 140 పరుగులు చేశాడు. కేప్టెన్ పాట్ కమ్మిన్స్ అతనికి అద్భుత సహకారాన్ని అందించాడు. ఒకవైపు స్టీవెన్ స్మిత్.. మరో ఎండ్‌లో పాట్ కమ్మిన్స్ భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. టీమిండియా బౌలర్లను బెంబేలెత్తించారు.ఈ క్రమంలో స్మిత్ సెంచరీని పూర్తి చేశాడు. నాన్ స్ట్రైకింగ్ ఎండ్‌లో పాట్ కమ్మిన్స్ ఒక్క పరుగు తేడాతో హాఫ్ సెంచరీని మిస్ అయ్యాడు. 49 పరుగుల వద్ద రవీంద్ర జడేజా బౌలింగ్‌లో నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. దీనితో 411 పరుగుల వద్ద ఏడో వికెట్‌ను కోల్పోయింది ఆస్ట్రేలియా. ఆ తరువాత వచ్చిన మిచెల్ స్టార్క్‌తో కలిసి ధాటిగా ఆడాడు స్టీవ్ స్మిత్. 455 పరుగుల వద్ద స్టార్క్ అవుట్ అయ్యాడు. ఆ తరువాత స్మిత్ ఎంతో సేపు క్రీజ్‌లో నిలవలేదు. అదే స్కోర్ వద్ద ఆకాష్ దీప్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆకాష్ వేసిన బంతిని ఆఫ్ సైడ్ ఆడబోయాడు స్మిత్. ఎడ్జ్ తీసుకున్న బంతి ప్యాడ్స్‌కు తగిలి లెగ్ స్టంప్ బెయిల్స్‌ను ఎగురగొట్టింది. దీనితో అతని మారథాన్ ఇన్నింగ్‌కు తెరపడింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. కేప్టెన్ రోహిత్ శర్మ మూడు పరుగులకే అవుట్ అయ్యాడు. అయిదే అయిదు బంతులను ఎదుర్కొని పెవిలియన్ దారి పట్టాడీ లెజెండరీ బ్యాటర్.పాట్ కమ్మిన్స్ వేసిన రెండో ఓవర్ చివరి బంతిని ఆన్ సైడ్ దిశగా పుల్ చేయబోయాడు రోహిత్. ఎడ్జ్ తీసుకుని గాల్లోకి లేచిన ఆ బంతిని స్కాట్ బోలాండ్ సునాయాసంగా అందుకున్నాడు. దీనితో ఎనిమిది పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది భారత్. జట్టు స్కోరు 51 పరుగుల వద్ద మరో వికెట్ పడింది. పాట్ కమ్మిన్స్ బౌలింగ్‌లోనే కేఎల్ రాహుల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 24 పరుగులు చేశాడు రాహుల్.రోహిత్ శర్మ మరోసారి విఫలం కావడం అభిమానుల ఆగ్రహానికి అంతు లేకుండా పోయింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు చెప్పుకోదగ్గ భారీ స్కోర్ చేయలేకపోయాడు. వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్ట్‌లో ఆడలేదు. దానికి జస్‌ప్రీత్ బుమ్రా కేప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్ గెలుచుకుంది టీమిండియా.రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్‌లో 3, మలి ఇన్నింగ్‌లో 6 పరుగులతో సరిపెట్టుకున్నాడు రోహిత్ శర్మ. ఆ మ్యాచ్‌ను 10 వికెట్ల తేడాతో కోల్పోవాల్సి వచ్చింది. మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్‌లో అతను చేసింది 10 పరుగులే. ఇప్పుడు తొలి ఇన్నింగ్‌లో మూడు పరుగులకే వెనుదిరగడం పట్ల ట్రోల్స్‌కు గురి అవుతున్నాడు.

# త్రిప్తి ప్రేమ్ కహాని..!



బాలీవుడ్ క్లాసిక్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న సూరజ్ భర్జత్యా 2015 లో ప్రేమ్ రతన్ ధన్ పాయో సినిమా తీయగా ఆ తర్వాత ఏడేళు గ్యాప్ తీసుకుని ఉంచై 2022 లో ఉంచై సినిమా చేశాడు. బాలీవుడ్లో సూపర్ హిట్ సినిమాలైన హమ్ ఆప్కె హై కౌన్, మైనే ప్యార్ కియా లతో తన మార్క్ ఏంటో చూపించిన సూరజ్ భర్జత్యా 35 ఏళ్ల కెరీర్ లో కేవలం 7 సినిమాలు మాత్రమే చేశారు. అంతేకాదు ఆయన సినిమాల్లో హీరో పాత్ర పేరు కూడా ఒకటే పెడుతూ వచ్చాడు. సూరజ్ భర్జత్యా సినిమాలో హీరో పేరు ప్రేమ్. ఆయన కథలు కూడా లవ్ స్టోరీ విత్ ఫ్యామిలీ ఎమోషన్స్ తో ఉంటాయి.1994 మైనే ప్యార్ కియా నుంచి సూరజ్ ఇదే తరహా సినిమాలు చేస్తూ వస్తున్నారు. 2022 లో ఉంచై తర్వాత మరో కొత్త సినిమాతో త్వరలో సెట్స్ మీదకు వెళ్లబోతున్నారు సూరజ్. ఈ సినిమా కాస్టింగ్ విషయంలో కూడా బాలీవుడ్ లో స్పెషల్ డిస్కషన్ జరుగుతుంది. సూరజ్ సినిమాలో హీరో ఎవరన్నది తెలియదు కానీ పాత్ర పేరు ప్రేమ్ అని మాత్రం ఫిక్స్ అని తెలిసిందే. ఐతే ఈసారి బాలీవుడ్ లో ఆ ప్రేమ్ ఎవరంటూ కొన్నాళ్లు ఆసక్తికరమైన చర్చ జరిగింది.ఫైనల్ గా నేషనల్ అవార్డ్ విన్నర్ ఆయుష్మాన్ ఖురానాని ప్రేమ్ పాత్రకి ఫిక్స్ చేసినట్టు తెలుస్తుంది. సూరజ్ భర్జత్య డైరెక్షన్ లో తెరకెక్కనున్న నెక్స్ట్ సినిమాలో ఆయుష్మాన్ హీరోగా ఫిక్స్ అయ్యాడు. ఇక హీరోయిన్ గా కూడా యానిమల్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న త్రిప్తి డిమ్రిని తీసుకుంటున్నారని తెలుస్తుంది. అంతకుముందు సినిమాలు, మ్యూజిక్ వీడియోలు చేసినా కూడా త్రిప్తికి యానిమల్ సినిమాతో సూపర్ క్రేజ్ ఏర్పడింది.ఐతే ఆ సినిమా తో బోల్డ్ ఇమేజ్ సంపాదించిన త్రిపితికి వరుస అలాంటి పాత్రలే ఇస్తున్నారు. కానీ సూరజ్ సినిమాలో హీరోయిన్ పాత్ర చాలా స్పెషల్ గా ఉంటుంది. ప్రేమ్ కి ప్రేయసి గా త్రిప్తి నటించనుంది. మరి గ్లామర్ క్వీన్ గా క్రేజ్ తెచ్చుకున్న త్రిప్తి అంత బరువైన పాత్ర చేసి మెప్పించగలదా అన్నది బాలీవుడ్ లో చర్చ మొదలైంది. త్రిప్తి ఈ సినిమాతో మెప్పిస్తే మాత్రం ఆమెకు కేవల గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా వెరైటీ రోల్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంటుంది. మరి త్రిప్తి ఈ ప్రేమ్ కహాని ఎలా ఉండబోతుందో సినిమా వస్తేనే కానీ తెలుస్తుంది.

# రకుల్ ప్రీత్ సింగ్.. హీటెక్కించే లుక్ చూశారా?



రకుల్ ప్రీత్ సింగ్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. పికాక్ మ్యాగజైన్ డిసెంబర్ 2024 కవర్‌కి ప్రత్యేకంగా దిగిన ఫోటోలో రకుల్ మెరిసిపోయింది. ఈ ఫోటోలో ఆమె గ్లామర్, గ్లాసీ లుక్, గ్రేస్ అన్నీ కలగలిపి ఒక కొత్త అందం ప్రదర్శించింది. తన ప్రత్యేకమైన స్టైల్ స్టేట్మెంట్‌తో ప్రతిసారీ ఆకట్టుకునే రకుల్, ఈసారి మరింత అందంగా కనిపించింది. సెక్విన్ డ్రెస్‌లో ఆమె హై-ఫ్యాషన్ లుక్ ఫ్యాషన్ లవర్స్‌కి స్ఫూర్తిగా నిలిచింది.ఆమె ఈ ఫోటోకి ఇచ్చిన కామెంట్ కూడా చాలా ఇన్స్‌పైరింగ్ గా ఉంది. “సినిమాలు నటుల కోసం మాట్లాడతాయి. బాక్సాఫీస్ ఫలితాలు అనిశ్చితమైనవైనా, సినిమాను ప్రేక్షకులు ప్రేమిస్తే అదే అసలు విజయం,” అంటూ తన నటనా ప్రయాణం గురించి రకుల్ తన అభిప్రాయాన్ని పంచుకుంది. ఈ మాటలు ఫ్యాన్స్‌కి కేవలం ప్రేరణగా కాకుండా, ఆమెకు సినిమా మీదున్న ప్యాషన్‌ను హైలైట్ చేశాయి.రకుల్ ప్రీత్ కెరీర్ విషయానికి వస్తే, తెలుగులో కెరటం సినిమాతో ప్రారంభం అయ్యింది. ఇక వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌తో బ్రేక్ పొందింది. ఆ తర్వాత స్టార్ హీరోలతో జోడీ కట్టి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగులో ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి టాప్ స్టార్స్‌తో సినిమాలు చేస్తూ దూసుకుపోయింది. ఆ తర్వాత ఆమె తమిళంలో అడుగుపెట్టి, అక్కడ కూడా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉంది.ఇన్‌స్టాగ్రామ్‌లో 23 మిలియన్స్ ఫాలోవర్స్ కలిగిన రకుల్, తన స్టైలిష్ లుక్స్, ఫిట్‌నెస్ టిప్స్ పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజా ఫోటోలో ఆమె గ్లామర్ మాత్రమే కాకుండా, తన వ్యక్తిత్వం, ధైర్యం, ఆత్మవిశ్వాసం కూడా చాటిచెప్పింది. “మాటల్లో కాకుండా, పనిలోనే నమ్మకం,” అనే విధంగా ఆమె చూపించే ప్రతి లుక్ ఒక కొత్త మెసేజ్‌ను అందిస్తుంది.ఈ ఫోటోషూట్‌తో రకుల్ ప్రీత్ సింగ్ మరోసారి గ్లామర్ క్వీన్ అని ప్రూవ్ చేసింది, ఇక ప్రస్తుతం అమ్మడు మరో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. ఆమె నుంచి చివరగా వచ్చిన ఇండియన్ 2 పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. అలాగే అంతకుముందు వచ్చిన సినిమాలు కూడా పెద్దగా సక్సెస్ కాలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో ఒక సినిమా చేస్తోంది. తెలుగులో కూడా అవకాశాల కోసం ఏసురుచూస్తోంది. మరి అమ్మడికి నెక్స్ట్ బ్రేక్ ఇచ్చే సినిమా ఎదవుతుందో చూడాలి.

# భయ్యాకి బాలయ్య పక్కా ఛాన్స్!

డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తదుపరి ఏ హీరోతో సినిమా చేస్తాడు? అన్న దానిపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి, సిద్దు జొన్నలగడ్డ, గోపీచంద్ ఇలా కొంత మంది హీరోలతో పూరి టచ్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది వాళ్లలో ఎవరో ఒకరితో ప్రాజెక్ట్ పట్టాలెక్కించే అవకాశం ఉందని అంటున్నారు. సిద్దు జొన్నల గడ్డ ఫాంలో ఉన్నాడు. ఇప్పుడు పూరితో సినిమా అంటే అతడికి రిస్క్ అనే వాదన తెరపైకి వస్తోంది.ఫాంలో ఉన్న విజయ్ దేవరకొండ పూరితో అలాగే సినిమా చేసి రేసులో వెనుకబడ్డాడు? అనే ఎగ్జాంపుల్ తెరపైకి తెస్తున్నారు. అవన్నీ ఆలోచిస్తే జొన్నలగడ్డ రిస్క్ తీసుకునే అవకాశం తక్కువ. ఇక మెగాస్టార్ చిరంజీవి కోసం 'ఆటోజానీ' కథకు రిపేర్లు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో వాస్తవం తెలియాల్సి ఉంది. ఇక మ్యాచో స్టార్ గోపీచంద్ తో ప్రాజెక్ట్ మాత్రం వచ్చే ఏడాది పట్టాలెక్కడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయం టున్నారు. కానీ వీటిలో ఏది కన్ఫమ్ న్యూస్ కాదు. ఫలానా స్టార్ డేట్లు ఇస్తాడని క్లారిటీ చెప్పలేని పరిస్థితి.కానీ పక్కాగా పూరికి డేట్లు ఇచ్చే ఓ అభిమాన హీరో ఉన్నారు. అతనే నటసింహ బాలకృష్ణ. ఇద్దరు మంచి స్నేహితులు అన్న సంగతి తెలిసిందే. కలిసి 'పైసా వసూల్' సినిమా చేసారు. అప్పటి నుంచి మంచి స్నేహితు లైపోయారు. పూరిని భయ్యా? అంటే ఎంతో ఆప్యాయంగా బాలయ్య పిలుస్తారు. కల్మషం లేని మనసు, మనిషి అంటూ పూరి వ్యక్తిత్వాన్ని కొనియాడుతారు. బాలయ్య గురించి పూరి మనసులో మాట అదే.కోపం ఎక్కువైనా బాలయ్య మనసు మాత్రం వెన్న అంటారు. 'పైసా వసూల్' సమయంలో ఇద్దరు కలిసి వెంటనే మరో సినిమా చేయాలనుకున్నారు. కానీ అప్పుడు పూరి కి ఇతర ప్రాజెక్ట్ లు ఉండటంతో సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో పూరి కష్టకాలంలో అవకాశం అడిగితే బాలయ్య నో చెప్పకుండా చేద్దాం అనే పాజిటివ్ మాట రావడం ఖాయమని అంటున్నారు. ఆ రకంగా పూరికి బాలయ్య రూపంలో మరో ఛాన్స్ కనిపిస్తుంది.



# పొట్టి డ్రెస్సులో గ్లామరస్ దివి.. స్టన్నింగ్!



తెలుగు సినీ పరిశ్రమలో టాలెంట్ తో ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దివి వద్యా తన లేటెస్ట్ లుక్స్‌తో కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలుస్తోంది. హంపిలో దిగిన ఆమె లేటెస్ట్ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. గులాబీ రంగు షార్ట్ డ్రెస్సులో దివి స్టన్నింగ్‌గా కనిపిస్తూ నెటిజన్ల మనసులను దోచుకుంది. అందానికి తగ్గ ఫోటోషూట్‌తో ఆమె అందరినీ ఆకట్టుకుంది.హంపిలోని ఒక విగ్రహం ముందు దిగిన ఈ ఫోటోలు దివి క్యూట్‌నెస్‌ను మరింత హైలైట్ చేశాయి. గ్లామర్‌తో పాటు, ఆత్మవిశ్వాసం కలగలిపిన దివి తన లుక్‌తో కొత్తగా కనిపిస్తోంది. వీటిలో సింప్లిసిటీ, స్టైల్ కలగలిపినట్టుగా కనిపిస్తున్న ఫోటోలు ఆమె అభిరుచిని స్పష్టం చేస్తున్నాయి. ఈ లుక్స్‌తో దివి ఫ్యాన్స్ ఫాలోయింగ్ మరింత పెరుగుతోంది.ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో దివి యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులకు మరింత దగ్గరవుతోంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోషూట్లు, వ్యక్తిగత అప్డేట్లను పంచుకుంటూ సోషల్ మీడియాలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ తాజా ఫోటోలపై ఆమె ఫ్యాన్స్ “ఫాంటాస్టిక్ లుక్,” “స్టన్నింగ్ బ్యూటీ” అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దివి లుక్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.దివి కెరీర్ విషయానికి వస్తే, బిగ్ బాస్ షో ఆమెకి మంచి బూస్ట్ ఇచ్చింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సినిమాల్లో కనిపించినప్పటికీ, ఆమె హీరోయిన్ గా కొన్ని మంచి అవకాశాలను అందుకుంది. 'లంబసింగి' మూవీ, 'ఏటీఎం' వెబ్ సిరీస్ లాంటి ప్రాజెక్ట్‌లతో తన ప్రతిభను నిరూపించుకుంది. అయితే, దివి ఇంకా హీరోయిన్ గా తన ప్రత్యేకతను పూర్తి స్థాయిలో నిరూపించుకోవాలని చూస్తోంది. గ్లామర్ ప్రాజెక్ట్స్‌తో పాటు, నటిగా ప్రత్యేకతను చూపించే సినిమాల్లో అవకాశాలు అందుకోవడంపై దివి దృష్టి పెట్టింది. ఫిట్‌నెస్, ఫ్యాషన్, నటనతో పాటు, ఆమె కాన్ఫిడెన్స్ కూడా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM